**Singers:** Hariharan, Kousalya **Music Director:** Chakri

---

మళ్ళికూయవే గువ్వా.. మోగిన అందెల  మువ్వా

తుళ్ళి పాడవే పువ్వా.. గుండెల సవ్వడి నువ్వా  ||మళ్ళికూయవే||

విధివరమే నీవేగా నీవేగా..  కలనిజమై పూచేగా పూచేగా..

జిలిబిలి పలుకులు నువ్వా దివిలో తారా జువ్వా

జిలిబిలి పలుకులు నువ్వా దివిలో తారా జువ్వా.....జువ్వా.....జువ్వా  || మళ్ళికూయవే ||

సిరిసిరి మువ్వలా చిరు సడివింటే స్మృతి పదమున నీ గానమె  ||2||

పొంగిపారె ఏటిలో తొంగి తొంగి చూస్తె తోచెను ప్రియ నీ రూపమే..

నోకేటి పవనం నువు మురిపించే గగనం కోనేటి కమలం లోలో నీ అరళం

కలత నిదురలో కలలాగ జారిపోకె జవరాల నీలి సంద్రమున అలలాగ

హృదయ లోగిలిలో నువ్వా... నువ్వా.. నువ్వా..

||మళ్ళి కూయవే ||

తీయనైన ఊసుతో ప్రియ విరహముతో కృంగెను ఎద నీ కోసమే  ||2||

సాగిపోయె దారిలో వేసే ప్రతి అడుగులో తగిలెను నీ మృదు పాదమె

ఎగిసేటి కెరటం చేరేలే తీరం చీకటిలో పయనం నువ్వేలే అరుణ కిరణం

వలపు వరదలో నదిలాగ తడిపిపో జడివానలా

మంచు తెరలలో తడిలాగ నయన చిత్తడిలో నువ్వా... నువ్వా.. నువ్వా..

మళ్ళికూయవే గువ్వా.. మోగిన అందెల  మువ్వా

తుళ్ళి పాడవే పువ్వా.. గుండెల సవ్వడి నువ్వా

||మళ్ళికూయవే||

విధివరమే నీవేగా నీవేగా..  కలనిజమై పూచేగా పూచేగా..

జిలిబిలి పలుకులు నువ్వా దివిలో తారా జువ్వా

జిలిబిలి పలుకులు నువ్వా దివిలో తారా జువ్వా.....జువ్వా.....జువ్వా

|| మళ్ళికూయవే ||

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy